# ప్రథమభాష తెలుగు - సంగ్రహణాత్మక మూల్యాంకనం

## జవాబు పత్రాలు దిద్దడం - సూచికలు / మార్గదర్శకాలు

## మార్కుల కేటాయింపు - సూచికలు

## పదవ తరగతి

**సూచికలు :**

1. పదవ తరగతి నూతన వాచకాల కనుగుణమైన ప్రశ్నాపత్ర నిర్మాణం ఆధారంగా ఈ కింది సూచికలు / మార్గదర్శకాలు ఇవ్వబడినాయి. వీటిననుసరించి జవాబు పత్రాలను ఉపాధ్యాయులు మూల్యాంకనం చేయాలె.
2. ఇందులో ఉన్న సమాధానాలు కేవలం ఒక విద్యార్థి రాసిన మాదిరి సమాధానాలు మాత్రమే. (ఇవి ఒక కోణంలో ఆలోచనను అందించేవిగా ఉన్నాయి. ఇవి కేవలం పరిశీలనకు ఉద్దేశించిన సమాధానాలు)

## ప్రశ్నపత్రము - 1

(40 మార్కులు)

**I. స్వీయరచన** (30 మా॥)

(అ) లఘు సమాధాన ప్రశ్నలు (12)

* ఒక్కొక్క ప్రశ్నకు 3 మార్కులు.
* సమాధానంలోని విషయం, వాక్యనిర్మాణ క్రమం - 2 మా॥
* అక్షర దోషాలు లేకుండా రాస్తే - 1 మా॥

(ఆ) వ్యాసరూప సమాధాన ప్రశ్నలు (18 మార్కులు)

* ఒక్కొక్క ప్రశ్నకు 6 మార్కులు.
* విషయానికి తగిన భావం, సారం రాస్తే - 3 మా॥
* వాక్య నిర్మాణ క్రమం - 1 మా॥
* మంచి పదజాలాన్ని వినియోగించడం - 1 మా॥
* అక్షర దోషాలు లేకుండా రాస్తే - 1 మా॥

**II. పదజాలం** (10 మా॥)

(అ) బహుళైచ్ఛిక సమాధానాల ప్రశ్నలు ($16\times{}^{1}/_{2}=08$)

* సరియైన సమాధానాన్ని గుర్తించి సమాధాన పత్రములో రాయాలె.

(ఆ) సొంతవాక్యాలకు ఒక్కోమార్కు ఇవ్వాలె ($2 \times 1 = 02$)

(సముచితమైన వాక్యప్రయోగం చేయాలె)

# ప్రథమభాష తెలుగు ప్రశ్న పత్రము - 2

## జవాబు పత్రాలు దిద్దడం - సూచికలు / మార్గదర్శకాలు

## మార్కుల కేటాయింపు - సూచికలు

## పదవ తరగతి

(40 మార్కులు)

**సూచిక :** పదవ తరగతి నూతన వాచకాల కనుగుణమైన ప్రశ్నాపత్ర నిర్మాణం ఆధారంగా ఈ కింది సూచికలు / మార్గదర్శకాలు ఇవ్వబడినాయి. వీటిననుసరించి జవాబు పత్రాలను ఉపాధ్యాయులు మూల్యాంకనం చేయాలె.

**I. అవగాహన, ప్రతిస్పందన (పఠనావగాహన)** (20 మా॥)

1. పరిచిత గద్యం - 5 మార్కులు
2. అపరిచిత గద్యం - 5 మార్కులు
3. పరిచిత పద్యం - 5 మార్కులు

* ప్రతిపదార్థానికి మార్కుల కేటాయింపు

అన్వయక్రమం - 1 మార్కు
పదాలు, అర్థాలు - 3 మార్కులు
అక్షర దోషాలు లేకుండా - 1 మార్కు
} 5

* పద్యం పూరించి, భావం రాయమనినచో

పాదభంగం లేకుండా పూరిస్తే - 2 మార్కులు

భావం సరిగా రాస్తే - 2 మార్కులు

అక్షర దోషాలు లేకుండా రాస్తే - 1 మార్కు.

**II. సృజనాత్మకత** (10 మా॥)

* ఒక్కొక్క ప్రశ్నకు 5 మార్కులు

| | మార్కుల కేటాయింపు | |
|---|---|---|
| * వ్యవహార రూపం | | |
| ఇచ్చిన అంశాన్ని వర్ణించండి. | పోలికలు /ఉపమానాలు మంచి పదజాలం | - 3 మార్కులు |
| | వాక్య నిర్మాణక్రమం | - 1 మార్కు |
| | అక్షరదోషాలు లేకుండా రాస్తే | - 1 మార్కు |
| * సంభాషణలు కనీసం 2 | పాత్రోచిత సంభాషణలు | - 3 మార్కులు |
| పాత్రలతో, ఒక్కోపాత్రకు 5 | వాక్య నిర్మాణక్రమం | - 1 మార్కు |
| వాక్యాలు రాయాలి. | అక్షరదోషాలు లేకుండా రాస్తే | - 1 మార్కు |

| | | |
|---|---|---|
| * సంభాషణలు కనీసం 2 పాత్రలతో, ఒక్కోపాత్రకు 5 వాక్యాలు రాయాలి. | పాత్రోచిత సంభాషణలు | – 3 మార్కులు |
| | వాక్య నిర్మాణక్రమం | – 1 మార్కు |
| | అక్షరదోషాలు లేకుండా రాస్తే | – 1 మార్కు |
| * లేఖ | లేఖా రచన నియమాలు (స్థలం, తేదీ, సంబోధన, చిరునామా, సంతకం) | – 2 మార్కు |
| | విషయాను గుణంగా రాస్తే | – 2 మార్కు |
| | వాక్య నిర్మాణం, అక్షర దోషాలు లేకుండా రాస్తే (విషయంతో పాటు లేఖా రూపముండాలి) | – 1 మార్కు |
| * గేయం/కవిత 5–8 పంక్తుల పరిమితిలో రాయాలి. | విషయానుగుణం రాస్తే | – 2 మా |
| | ప్రాసతో కూడిన / కవితాత్మక పదజాలం | – 2 మా |
| | అక్షరదోషాలు లేకుండా రాస్తే | – 1 మార్కు |
| * ఇంటర్వ్యూ ప్రశ్నావళి కనీసం 10 ప్రశ్నలు రాయాలి. | వ్యక్తిగత వివరాలు తెలుసుకొనే ప్రశ్నలు | – 1 మార్కు |
| | విషయగత ప్రశ్నలు | – 2 మార్కులు |
| | ప్రశ్నలక్రమం – అనుసంధానం | – 1 మార్కు |
| | అక్షరదోషాలు లేకుండా రాస్తే | – 1 మార్కు |
| * నినాదాలు / సూక్తులు కనీసం 5 సూక్తులు రాయాలి. | విషయానికి అనుగుణంగా ఉంటే | – 2 మార్కులు |
| | ప్రాసతో కూడిన పదజాలం | – 1 మార్కు |
| | వాక్యనిర్మాణం | – 1 మార్కు |
| | అక్షరదోషాలు లేకుండా రాస్తే | – 1 మార్కు |
| * కథ (మూడు పేరాలుండాలి) | ప్రారంభం / ఎత్తుగడ | – 1 మార్కు |
| | కథనం – సంఘటనా క్రమం | – 2 మార్కులు |
| | ముగింపు | – 1 మార్కు |
| | వాక్యనిర్మాణం అక్షరదోషాలు లేకుండా రాస్తే | – 1 మార్కు |
| * వ్యాసం | ఉపోద్ఘాతం | – 1 మార్కు |
| | విషయవివరణ | – 2 మార్కులు |
| | ముగింపు | – 1 మార్కు |
| | వాక్యనిర్మాణం అక్షరదోషాలు లేకుండా రాస్తే | – 1 మార్కు |
| * కథ పొడిగింపు (6–8 వాక్యాలు) | అర్థవంతంగా పొడిగించడం | – 2 మార్కులు |
| | చక్కటి పదజాలంతో కూడిన వాక్యాలు | – 1 మార్కు |
| | ముగింపు | – 1 మార్కు |
| | వాక్యనిర్మాణం అక్షరదోషాలు లేకుండా రాస్తే | – 1 మార్కు |

| | | |
|---|---|---|
| * కరపత్రం | శీర్షిక ప్రచురణ కర్తలు | – 1 మార్కు |
| | సందేశం | – 2 మార్కులు |
| | విషయం – ఆవశ్యకత | – 1 మార్కు |
| | వాక్యనిర్మాణం అక్షరదోషాలు లేకుండా రాస్తే | – 1 మార్కు |
| * సన్మానపత్రం/అభినందనపత్రం | సన్మానగ్రహీత వివరాలు | |
| | పొందుపరచ్చడం సందర్భం | – 2 మార్కులు |
| | ప్రశంసాత్మకంగా, సరైన పదజాలంతో రాస్తే | – 1 మార్కు |
| | చక్కని రచనా విధానం | – 1 మార్కు |
| | వాక్యనిర్మాణం అక్షరదోషాలు లేకుండా రాస్తే | – 1 మార్కు |
| * సంఘటన రచన / గమనించిన | ఎత్తుగడ / ప్రారంభం | – 1 మార్కు |
| అంశాన్ని కథనం రాయడం | కథనం | – 2 మార్కులు |
| | ముగింపు | – 1 మార్కు |
| | వాక్యనిర్మాణం అక్షరదోషాలు లేకుండా రాస్తే | – 1 మార్కు |
| * ఏకాంకిక | విషయ ప్రాధాన్యానికి | – 2 మార్కులు |
| | పాత్రోచిత సంభాషణ | – 1 మార్కు |
| | వాక్యనిర్మాణం, పదజాలం | – 1 మార్కు |
| | అక్షరదోషాలు లేకుండా రాస్తే | – 1 మార్కు |

## III. **వ్యాకరణాంశాలు** (10 మా॥)

* ఇవి లక్ష్యాత్మక ప్రశ్నలు
* కొన్ని ప్రశ్నలు బహుళైచ్ఛిక సమాధానాలతో ఇవ్వవచ్చు.
* ఒక్కొక్క ప్రశ్నకు ఒక్కొక్క మార్కు
* సమాధానం సరిగా ఉంటే ఒక్కో మార్కు కేటాయించవచ్చు.

# తరచుగా వచ్చే ప్రశ్నలు - సందేహాలు (FAQ)

1. విద్యార్థి సొంతంగా రాసేటప్పుడు తనమాండలిక భాష ఉపయోగిస్తే మార్కులిస్తారా !

జ. ఇస్తారు. (అలాంటి విషయాన్ని ప్రోత్సహించాలి కాని ఖండించరాదు)

2. ప్రశ్నలు పాఠ్యపుస్తకంలోని పాఠం వెనుక ఉన్నయే వస్తాయా ?

జ. అభ్యాసంలోని ప్రశ్నలు ఉన్నవి ఉన్నట్లురావు. అలాంటి స్వభావం ఉన్న ప్రశ్నలు వస్తాయి. కీలకభావన ఆధారంగా వస్తాయి.

3. సొంతమాటల్లో రాసేటప్పుడు సమాధానాలు వేరువేరుగా ఉంటాయి కదా ! వాటిలో వేటికి మార్కులిస్తారు.

జ. అన్ని సమాధానాలు అడిగిన ప్రశ్నకు తగిన విధంగా రాస్తే మార్కులిస్తారు.

4. జవాబులలో అక్షరదోషాలు వచ్చినప్పుడు మార్కులెలా వేస్తారు ?

జ. జవాబునే లెక్కలోకి తీసుకొని మార్కులిస్తారు. ఎక్కువగా దోషాలు వస్తేనే 1 మార్కును తగ్గిస్తారు.

5. కవి పరిచయం రాసేటప్పుడు ఏఏ విషయాలు రాయాలి.

జ. ప్రశ్న కనుగుణంగా (కవిగూర్చి ఏమిరాయమంటే) రాస్తేనే మార్కులు ఇస్తారు.

ఉదా: 1. కవి గురించిన వివరాలు రాయండి.

2. కవి శైలిని తెలపండి.

3. కవి మాటల్లోని ఆంతర్యమేమిటి?

6. ఉపవాచకం నుండి ఏ రకమైన ప్రశ్నలు వస్తాయి.

జ. స్వీయరచనలో వ్యాసరూప ప్రశ్నలు, అవగాహన ప్రతిస్పందనలో పరిచిత గద్యం అనే అంశంలో ప్రశ్నలు వస్తాయి.

7. అసంపూర్తిగా రాసిన సమాధానాలకు మార్కులిస్తారా !

జ. రాసిన దానిలో విషయానుగుణంగా ఉన్నదానికి మార్కులిస్తారు.

8. జవాబులు సొంతంగా రాస్తే మార్కులిస్తారా !

జ. ఇస్తారు. అయితే ప్రశ్నకు సంబంధించిన సమాధానమైతేనే ఇస్తారు.

9. లేఖలో మార్కులెలా ఇస్తారు.

జ. విషయ ప్రధానంగా రాస్తేనే ఇస్తారు. అనగా విషయం రాయకుండా తేది/స్థలం చిరునామా, సంతకం మొ॥ రాసినా ఎలాంటి మార్కులు రావు.

10. సృజనాత్మక ప్రశ్నలకు సమాధానాలు ఎలారాయాలి ?

జ. అడిగిన ప్రక్రియకు అనుగుణంగా రాయాలి.

11. ఆబ్జెక్టివ్ పేపర్ సమాధానాలు ఎందులో రాయాలి ?

జ. సమాధాన పత్రంలోనే రాయాలి.

12. ప్రశ్నాపత్రాన్ని సమాధాన పత్రంతో జతచేయాలా ?

జ. చేయవద్దు. జవాబులన్నీ సమాధాన పత్రంలోనే రాయాలి.

13. పరిచిత గద్యం, అపరిచిత పద్యం ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయాలి ?

జ. అందులోని వాక్యాలను యథాతథంగా కాకుండా, సొంత మాటల్లో రాయాలి.

14. సృజనాత్మక ప్రశ్నలకు జవాబులు పిల్లలు ఎలా రాస్తారు ? మార్కులెలా వేయడం ?

జ. పిల్లలు వాళ్ళ వాళ్ళ స్థాయిలోనే రాస్తారు. విద్యార్థుల స్థాయిలోనే ఆలోచించి సూచికలనుగుణంగా మార్కులు వేయాలి. (భావం, పదజాలం, వర్ణన, ప్రాసలు మొ॥నవి అన్నింటిని చూసేటప్పుడు విద్యార్థుల స్థాయినే దృష్టిలో పెట్టుకోవాలి).

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - II

## పేపరు - I

### తెలుగు జవాబు పత్రం

**సూచిక :** ఇందులో ఉన్న సమాధానాలు కేవలం ఒక విద్యార్థి రాసిన మాదిరి సమాధానాలు మాత్రమే. (ఇవి ఒక కోణంలో ఆలోచనను అందించేవిగా ఉన్నాయి. ఇవి కేవలం పరిశీలనకు ఉద్దేశించిన సమాధానాలు)

**I. స్వీయరచన** (30 మా॥)

(అ) కింది ప్రశ్నలకు ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 4×3 = 12

1. నింబగిరి నరసింహ శతక కర్తను గురించి రాయండి.

జ. నింబగిర నరసింహ శతకాన్ని అందె వేంకట రాజంగారు రచించారు. వీరు కరీంనగర్ జిల్లా కోరుట్లలో జన్మించారు. ఇతడు నవోదయం, మణిమంజూష వంటి పద్యకావ్యాలు రచించారు. నింబగిరి శతకం, ఈశ్వర్ శతకం వీరు రచించిన శతకాలు. వీరికి కవి శిరోమణి, అవధాన యువకేసరి, అవధాన చతురానన అనే బిరుదులు ఉన్నాయి.

2. శివాజీ సోన్ దేవునితో పలికిన మాటల ద్వారా మీరేమి గ్రహించారు ?

జ. శివాజీ సోన్ దేవనితో పలికిన మాటలను బట్టి స్త్రీల పట్ల అమర్యాదగా ప్రవర్తించ కూడదని గ్రహించాను. విజయ గర్వంతో తప్పుగా వ్యవహరించ కూడదని తెలుసుకున్నాను. శివాజీ తాను నమ్మిన ఆదర్శాన్ని తాను ఆచరించడమే కాకుండా తన వారందరూ పాటించేలా చూసే వాడని అర్థం చేసుకున్నాను. కింది వారు తప్పు చేసినా మందలించి క్షమించి ఆదరించే వాడని – అవగాహన చేసుకున్నాను.

3. మిత్రునికి లేఖ రాయడంలో పల్లె వానికి ఎందుకు ఆలస్యం అయ్యింది ?

జ. మిత్రునికి లేఖ రాయడానికి పల్లెవానికి ఆలస్య అవడానికి కారణం ఏమనగా

తీరిక లేని పనుల వల్ల, గ్రామీణ జీవితంలో ఒక క్రమ ప్రణాళిక లేకపోవడం వల్ల సమయానికి లేఖ రాయలేక పోయాడు. లేఖ రాయడానికి దీపం ముందు కూర్చున్నప్పుడు. పొగతో కళ్ళకు జబ్బు చేస్తుందనే తల్లి మందలింపు, పొద్దస్తమానం పనిచేశావు పడుకోమన్న మామయ్య మాటల వల్ల, చెల్లెలు గుణకారం లెక్క చెప్పమని అడగడం వల్ల లేఖ రాయడం వాయిదా వేశాడు. మరొకసారి తోటి రైతు కోటయ్య వరికుప్పలో పడిందని సహాయానికి రమ్మని పిలవడం వల్ల లేఖ రాయడం కుదరలేదు. ఈ కారణాల వల్ల మిత్రునికి సమయానికి లేఖ రాయలేక పోయాడు.

4. "శాల్యూట్లన్నీ హీరోలకే, హీరోయిన్‌లు ఆ తర్వాతే" అన్న మాట ఎవరన్నారు? ఎందుకనవలసి వచ్చింది?

జ. స్త్రీలు అన్ని రంగాలలో నిరాదరణకు గురి ఔతున్నారు. సినిమా రంగంలోని స్త్రీలు కూడా ఎంత కష్టపడినా పురుషులకే గుర్తింపు, గౌరవాలు లభిస్తాయి. స్త్రీలు సాధించిన విజయాలకు తగిన గుర్తింపు లభించడం లేదు. సినిమా కథలన్నీ హీరో గొప్పతనాన్ని పెంచే విధంగా, హీరోయిన్‌ల పాత్ర నామ మాత్రంగా చూపించడం వల్ల హీరోల గొప్పతనమే కనిపిస్తుందనీ, ఇలాంటి కారణాలు తన జీవితానుభవం ద్వారా గ్రహించడం వల్ల ఈ మాట అనవలసి వచ్చిందని భావించవచ్చు.

**సూచనలు :** ప్రశ్నలకనుగుణంగా విద్యార్థులు వివిధ కోణాల్లో ఆలోచించి రాయాల్సి ఉంటుంది. (వారి వారి స్థాయి, పదజాలం మొదలగునవి జవాబుల్లో ప్రతిబింబిస్తాయి).

- ఈ సమాధానాలు ఒక విద్యార్థి స్థాయిలో ఉన్నవి. మాదిరిగా ఇక్కడ ఉంచడం జరిగింది.
- వ్యాసరూపమైనా, లఘురూపమైనా సమాధానాలు దుర్భావనలకు దూరంగా ఉండాలి. ఒక ధనాత్మక ఆలోచనా ధోరణితో సమాధానాలు ఉండాలి. సరైన

**స్వీయరచన** - వ్యాసరూప సమాధాన ప్రశ్న 10 నుంచి 12 వాక్యాల్లో జవాబు రాయాలి.

5. నగరగీతం ఆధారంగా నగరజీవితం ఎలా ఉంటుందో విశ్లేషించండి ?

జ. అమ్మ ఒడి వంటి పల్లెను వదిలి నగరంలోని వసతులన్నీ అనుభవించాలను కోరికతో నగరానికి ప్రతీరోజు ఎందరో వస్తున్నారు. దీనితో అధిక జనాభాతో నగరాలు నిండిపోతున్నాయి. జనాలు అధికం అవడం వలన వారికి వసతులు తక్కువై, జీవితం బరువౌవుతుంది.

ప్రశాంతమైన, విశాలమైన ప్రాంతం నుండి రణగొణ ధ్వనుల మధ్యకి, ఇరుకు ఇండ్లలోకి ప్రజలు చేరిపోతున్నారు. బ్రతుకు పోరాటంలో వసతుల మీద శ్రద్ధ తప్పు, ప్రేమానురాగాలు, మానవ సంబంధాల పట్ల శ్రద్ధ లేకుండా పోయింది.

ఎత్తైన భవనాలు, పూరిగుడిసెలు ఆర్థిక అసమానతలను మాత్రమే కాకుండా భిన్న జీవన విధానాలకు అద్దంపడుతున్నాయి. పట్టణాల్లో ఇళ్ళు ఇనప్పెట్టెల్లా ఉంటాయి. పట్టణంలో నివసించే ప్రజల మనసులు సంకుచితంగా ఉంటాయి. పల్లెల్లో ఉన్న ఆత్మీయత పట్టణాల్లో కనిపించదు. పట్టణ జీవన మంతా ఉరుకులు పరుగులతో యాంత్రికంగా కొనసాగుతుంది. నవ్వులో, పలకరింపులో స్వచ్ఛత ఉండదు. ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని జీవనవేగం మనుష్యులను దూరం చేస్తున్నదని, ఒక చెట్టుపైన నివసిస్తున్న పక్షుల్లోని ఐకమత్యం మనలో ఎందుకు లేకుండా పోయిందను ప్రశ్నకు జవాబు దొరకని ప్రదేశంగా నగరం మిగిలిపోతున్నదని కవి ఆవేదన చెందినాడు. సహజత్వాన్ని కోల్పోయిన ఒక కృత్రిమ ప్రయోగ శిలగా నగరజీవితం ఉన్నదని అనుకోవచ్చు.

5. నాటికి నేటికి వివాహ విధానంలో వచ్చిన మార్పులను తెలుపండి ?

జ. సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పడుతూ, ఆడంబరంగా బంధుమిత్రుల మధ్య ఆనందంగా చేసుకొనేది వివాహ సంప్రదాయం. ఒకప్పుడు సంప్రదాయాబద్దంగా మర్యాదలకు పెద్దపీటవేసే వేడుకలతో నేడు ఆర్భాటాలతో ఆస్తి, అంతస్తులను ప్రదర్శించే వేదికగా కొనసాగగా మారింది.

- పూర్వం పెళ్ళి తంతు ఆహ్వానం నుండి ఆహారం (విందు) వరకు గ్రామంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో జరిగేది. మంగళ వాయిద్యాల శ్రావ్యతతో, పలకరింపుల ఆప్యాయతతో సాగేది.

నేడది ఆర్భాటాల ముసుగు వలన, యాంత్రికమైన జీవనం వలన కృత్రిమంగా మారి రణగొణ ధ్వనులతో, సంప్రదాయాలను గాలికీ వదిలి, నూతన సంస్కృతి పేరుతో పిచ్చి పిచ్చి కేరింతలతో అల్లరిగా మారింది. ఎవరికి వారే వారివారి పనులలో తీరిక లేకుండా ఉన్నామనుకుంటూ వేడుకలోని ఆనందానికి దూరమౌతున్నారు. ఆచారాల్లోని శాస్త్రీయత తెలియక నిర్లక్ష్యం చేస్తున్నారు. దానితో "కొత్తక వింత పాతొక రోత" అన్నట్టుగా నేటి వివాహ వ్యవస్థ మారింది.

6. "రూపం కన్న గుణం మిన్న" అనే విషయం బూర్గుల వారికి ఎలా సరిపోతుంది ?

జ. కష్ట సుఖాలను ఒక ఆటగా భావించే బూర్గుల వారి వ్యక్తిత్వం ఎంతో గొప్పనైనది. విద్యా, సాహిత్యం, న్యాయవాద వృత్తిలో, రాజకీయ రంగం, ఉదారత, సామాజిక స్పృహ, తోటి వారి పట్ల వివిధ సందర్భాలలో ప్రదర్శించే సానుకూల వైఖరి, సమస్యల పట్ల అవగాహన మరియు వాటి పరిష్కారం, మతాతీత మైత్రి మొ॥ ఎన్నో అంశాల్లో పట్టుకలిగిన వాడు ఉన్నతస్థాయి (సంపాదించిన వాడు)లో నిలిచినవాడు.

ఏ అంశంలోనైన విశేష ప్రతిభ కలిగిన ఆయనను పొట్టివాడని ఎవరంటారు. ఆ రూపంను తన ప్రతిభతో "వామన" రూపంగా మార్చుకొన్న ప్రజ్ఞాశాలి ఆయన. అంటే ఏ రంగంలోనైనా తన శక్తిని ఎంతస్థాయికి కావాలంటే అంతస్థాయికి చేర్చుకోగల్గిన ధీశాలి.

ముఖ్యంగా తనచుట్టూ వున్నవారి సమస్యలును, ప్రతిభను, అవసరాలను గుర్తించడం, తనలోపాలను నిర్భయంగా వ్యక్తపరచడం ఆయన ప్రత్యేకత.

అందుకే ఆయన గుణ సంపద ముందు, భౌతిక రూపం అదృశ్యమై గుణరూపమే అందరికి కనిపిస్తుంన్నది నిజం.

బూర్గుల వారు ఆకారంలో పొట్టివాడైనా వారి ప్రతిభ, మూర్తిమత్వం బహుముఖీన విస్తరించింది. ఆయన ప్రతిభావంతుడే కాదు. పరమత సహనం గలవాడు. విశాల వ్యక్తిత్వం గల బూర్గుల ఆనాటికీ ఈ నాటికీ ఆదర్శప్రాయుడే.

## స్వీయరచన

6. ఏ రంగంలో నైన చరిత్ర సృష్టించిన మహిళల గురించి రాయండి ?

జ. నాకు తెలిసిన చరిత్ర సృష్టించిన మహిళలు వీరు

1. రాణి రుద్రమదేశి
2. మదర్ థెరిసా
3. సంగెం లక్ష్మీబాయి

1. రాణి రుద్రమదేవి : ఒకప్పుడు ఓరుగల్లు ప్రాంతాన్ని ఏలిన వీరవనిత తనకు ద్రోహం తలపెట్టిన సామంత రాజులను మట్టి కరించింది. కాకతీయ సామ్రాజ్యాన్ని సుసంపన్నం చేసి పాలన కొనసాగించింది. ఆమె ధైర్యం, మనోనిబ్బరము యుద్ధ కౌశలము పుట్టికతో వచ్చిన లక్షణాలు. నేటి పాలకులకు రాణి రుద్రమపాలన ఆదర్శం.
2. మదర్ థెరిసా : విదేశీయురాలైనప్పటికి మనదేశ పౌరసత్వము పొంది సేద, అనాథ పిల్లలకు నీడనిచ్చిన కల్పవల్లి.
   - కరుణ, జాలి ఈమె సుగుణాలు.
   - 'మానవసేవయే మాధవ సేవ' అని నిరూపించింది.
   - ఆమె నెలకొల్పిన ఆశ్రమాలు నేటికి సజీవ సాక్ష్యాలు.
3. సంగెం లక్ష్మీబాయి : భూదాన ఉద్యమంలో ఆచార్య వినోబా భావెతో ఉంటూ తెలంగాణ ప్రాంత భూదాన ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించింది. నాడు ఆడపిల్లల చదువు అటకెక్కిన పరిస్థితుల్లో బాల్య వివాహం, అతి చిన్న వయస్సులో భర్త చనిపోయి చదవు విషయంలో తండ్రి వ్యతిరేకత, ఇట్లాంటి ఎన్నో ఆటంకాలను అధిగమించి "శారద నికేతనములో చేరి విద్యాభ్యాసము పూర్తి చేసి స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలు కెళ్ళిన ఉద్యమ నాయకురాలు.

7. అధికార పీఠం ఎక్కాల్సిన రాముడు అరణ్యాలకు పోవడానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి?

జ. దశరథుడు ప్రజాభీష్టం మేరకు సకల గుణాభిరాముడైన శ్రీరాముడికి పట్టాభిషేకం చేయాలనుకున్నాడు. ఈ విషయాన్ని దాసి అయిన మంథర కైకేయికి చెప్పింది. సంతోషంతో కైకేయి ఇచ్చిన బహుమానాన్ని చూసి మంథర నిశ్చేష్టురాలయ్యింది. రాముడు రాజైతే, కౌసల్య రాజమాత ఔతుందనీ, నీవు దాసీవి అవుతావనీ, భరతుడు రామునికి

దాస్యం చేయవలసి వస్తుందనీ, రాముని పుత్రులకే రాజ్యాధికారం వస్తుందని చెప్పింది. భరతదునికి రాజ్యాధికారం, రాముడు అరణ్యానికి వెళ్ళేటట్లు దశరథుణ్ణి కోరమని దుర్బోధ చేసి కైక మనసు మార్చింది.

చెప్పుడు మాటలు విన్న కైకేయి, మంథర సలహాతో దశరధుడు గతంలో ఇచ్చిన వరాలను ఇప్పుడు తీర్చమని కోరుకున్నది. దశరథుడు ఎన్నో విధాలుగా ప్రార్థించినా కైక మనసు కరగ లేదు. రాముడివి తీసుకురమ్మని సుమంత్రుడిని ఆజ్ఞాపించింది. దశరథుని కోరిక మేరకు రాముడు వారి వద్దకు వచ్చాడు. కైక ద్వారా తండ్రి దుఃఖానికి కారణం తెలుసుకున్నాడు. తండ్రి చెప్పకపోయినా, తండ్రి మాట జవదాటననీ అతని ఆజ్ఞపాటించడం కొడుకుగా తన ధర్మమని భావించి రాముడు అరణ్యవాసానికి బయలు దేరాడు.

7. శూర్పణఖ ఎవరు ? ఆమె అవమానం పొందడానికి కారణమేమిటో వివరించండి ?

శూర్పణఖ రావణాసురుని చెల్లెలు. పంచవటిలో ప్రశాంతంగా జీవిస్తున్న శ్రీరాముడు పురాణఫ కథా ప్రసంగంలో ఉండగా శూర్పణఖ అక్కడకు వచ్చింది. శ్రీరాముని అందాన్ని చూచి ముచ్చటపడి తనను చేపట్టమని కోరింది. లేనిచో సీతారామ లక్షణులను తింటానని బెదిరించింది. శ్రీరాముడు లక్షణుని వద్దకు వెళ్ళమని పరిహాసంగా అన్నాడు. లక్ష్మణుడు తాను అన్నకు దాసుడను కాబట్టి తనను పెళ్ళి చేసుకుంటే దాసీతనం చేయవలసి వస్తుందని చెప్పాడు. శ్రీరాముడిని పెళ్ళి చేసుకోవడమే సరైనదని మారు పలికాడు. శూర్పణఖ శ్రీరామునివైపు చూసింది. సీత ఉండటం వల్లనే రాముడు తనను స్వీకరించడంలేదని కోపోద్రిక్తురాలైంది. సీత రాముడికి తనకు అడ్డుగా ఉందని భావించి ఆమెపై దాడి చేసింది. అప్పుడు రాముడు శూర్పణఖను కురూపిని చేయమని లక్ష్మణుడికి చెప్పాడు. లక్ష్మణుడు కత్తితో శూర్పణఖ ముక్కు, చెవుడు కోసాడు. ఈ అవమాన భారాన్ని భరించలేక లబోదిబోమంటూ రావణాసురుని దగ్గరకు వెళ్ళి మొరపెట్టుకుంది.

(II) పదజాలం (10 మార్కులు)

అ) కింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి. $16\times{}^{1}/_{2}=8$

8. పండుగ రోజుల్లో అందరింట్లో అపూపాలు చేసుకుంటారు.

అపూపాలు పదానికి అర్థం జవాబు : (ఎ)

9. కొందరు ఇతర దేశాలకు వెళ్ళి అర్థం సంపాదిస్తారు. అర్థం అనే పదానికి అర్థం జవాబు : (బి)

10. దేవుని మెడలో భక్తులు సుమాలదండ వేస్తారు.

సుమాలదండ అనే పదానికి అర్థం జవాబు : (డి)

11. నేను పదవ తరగతి పాస్ కావడం నిక్కం. నిక్కం అనే పదానికి అర్థం జవాబు : (ఎ)

12. స్మరణ దీనికి పర్యాయ పదాలు జవాబు : (ఎ)

13. వృక్షానికి పర్యాయ పదం జవాబు : (సి)

14. పెండ్లి అనే పదానికి సర్యాయపదాలు జవాబు : (సి)

15. గుడి అనే పదానికి పర్యాయపదాలు జవాబు : (సి)

16. ఈశ్వరుడు అనే పదానికి వ్యుత్పత్త్యర్థం జవాబు : (సి)

17. శ్రియఃపతి అనే పదానికి వ్యుత్పత్త్యర్థం జవాబు : (ఎ)

18. అర్థి పదానికి నానార్థాలు జవాబు : (ఎ)

19. కుండలి పదానికి నానార్థాలు జవాబు : (ఎ)

20. ధర్మరాజు ధర్మం తెలిసినవాడు
ధర్మం పదానికి వికృతి జవాబు : (ఎ)

21. జనులంతా భగవంతునిపై బత్తి కలిగి ఉంటారు.
బత్తి పదానికి ప్రకృతి జవాబు : (సి)

22. దానం చేస్తే ఎంతో పున్నెం వస్తుంది
పున్నెం పదానికి ప్రకృతి జవాబు : (డి)

23. దొంగతనం దోషగుణం. దోషం పదానికి వికృతి జవాబు : (బి)

(ఆ) కింది పదాలను ఉపయోగించి, సొంత వాక్యాలు రాయండి. 2×1=2

24. నగారా

వాక్యం : మార్చి నెల రావడంతో అన్ని పరీక్షలకు నగారా మ్రోగింది.

25. నిరాడంబరం

వాక్యం : గొప్పవారు నిరాడంబరంగా జీవిస్తూ, అందరికి ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలుస్తారు.

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - II

## పేపరు - II

### జవాబు పత్రం

**I.**

1. ×
2. ×
3. ✓
4. ✓
5. ✓

సూచన: తప్పు, ఒప్పుల్లో పదం కానీ, గుర్తు గానీ ఏది రాసినా మార్కు ఇవ్వవచ్చు.

**II.**

6. బి
7. సి
8. ఎ
9. ఎ
10. బి

**III.**

ఇల్లాలింటికి దీపమౌనగ హీహీయంచు మందుల్ మహా
భల్లూకాకృతి దోప నవ్వుదురు, దీవ్యద్వ్యోమగంగన్ జటా
వల్లిన్ నీవు ధరించుటన్ వినరొ, యెవ్వారైన మర్యాద వ
ర్థిల్లన్ కాంతల జూడకున్న హితమా! శ్రీలొంక రామేశ్వరా !

భావం : ఓ శ్రీలొంక రామేశ్వరా ! "ఇల్లాలే ఇంటికి దీపం" అనే మాట వినంగనే అల్పజ్ఞానులు (మూర్ఖులు) ఎలుగుబంటి వలె హీ...హీ... అని వెటకారంగా నవ్వుతారు. కానీ నువ్వు తలమీద దివ్యమైన ఆకాశగంగను ధరించిన విషయం ఆ నవ్వేవాళ్లకు తెలియదేమో ! ఎవ్వరైనా స్త్రీలను గౌరవించకుంటే మర్యాద కాదు కదా ! కాబట్టి స్త్రీలను గౌరవించాలనేది దీని భావం.

**IV.**

1.జ. కులంలో ఒక్కడు గుణవంతుడున్నా ఆ కులానికి మంచి కీర్తి వస్తుంది.

2.జ. 'మలయజం' అనగా గంధపు చెట్టు.

3.జ. ఈ పద్యంలో గుణవంతుణ్ణి మలయజంతో పోల్చారు.

4.జ. గుణవంతుడు / గుణశీలత

5.జ. అడవి

## సృజనాత్మకత

5. 'నగరజీవితం' (వ్యాసం)

నవీన హంగులతో కూడిన ప్రదేశమే నగరం. నగరజీవితం వింత పోకడలతో ఉంటుంది. సౌకర్యాలతోపాటు యిబ్బందులే యెక్కువ. అందుకే నగర జీవితం సంక్లిష్టమైనది.

పెద్ద పెద్ద మేడలు, అందమైన వీధులు, దుకాణాల సముదాయాలు, రద్దీ ప్రాంతాలు, రవాణా సౌకర్యాలు, వాహనాల రణగొణ ధ్వనులు యివన్నీ నగరం సొంతం ! నగరం సౌఖ్యాలకు నిలయంగా వుంటూనే కష్టాలకు కూడా కేంద్రంగా వుంటుంది. ఇరుకు యిరుకు సందులు. ఉరుకు పరుగు జీవితాలు ఇక్కడి ప్రజలవి. ఎక్కడెక్కడి నుండో వచ్చిన కూలీలు ఇక్కడ మురికి వాడల్లో కన్పిస్తుంటారు. ఐశ్వర్యం ఒకవైపు దరిద్రం ఒకవైపు ఇక్కడ కన్పడుతుంటాయి. ప్రతి మనషి గుంపులో తిరుగుతున్నా ఒంటరి అని అన్పిస్తుంటాడు. ప్రేమలు, ఆప్యాయతలు యిక్కడి వాళ్ళు నటిస్తున్నట్లు అన్పిస్తారు. ఇక్కడి మనిషి ఇంటి నుంచి బయటకు వెళ్తుంటే 'పద్మవ్యూహం' లోకి వెళ్ళినట్లే వుంటుంది.

అయినప్పటికీ నగరం తన అంతమైన సొగసులతో అందర్నీ ఆకర్షిస్తుంది. నగరంలోని అభివృద్ధి పల్లెల దాకా చేరి, పల్లెలోని 'ఐకమత్యం' ప్రతి నగరానికి అలవాటు కావాలని నా ఆకాంక్ష.

**"కరపత్రం"**

6. "సమాజంలో స్త్రీలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి".

"యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్రదేవతా" ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువుంటారు. భారతదేశంలో స్త్రీలకు ప్రధమ స్థానాన్ని కల్పించి గౌరవించడం మన సంస్కృతి. కుటుంబాన్ని సంస్కరించి సరియైన దిశగా పయనింప జేయటంలో స్త్రీలది ప్రధాన పాత్ర. అలాంటి గురుతర పాత్రను పోషిస్తున్న స్త్రీలకు సమాజంలో సమప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పూర్వం గడపదాటి బయటకు రాలేని మహిళ, సంస్కర్తల కృషి ఫలితంగా గడపదాటడమే కాకుండా గర్వించే స్థాయికి ఎదిగింది.

నేటి కాలంలో స్త్రీలు అన్ని రంగాల్లో ముందున్నారు. పురుషులతో సమానంగా విద్యనభ్యసిస్తూ ఉన్నత రంగాల్లో కొలువులూ నిర్వహిస్తున్నారు. ఎన్నో సాహస కృత్యాల్లో పాల్గొంటూ, విశిష్ట సత్కారాలు అందుకుంటున్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతున్న స్త్రీలకు మనసమాజంలో అతి తక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ఎంతవరకు సమజసం.

ఎంతో ఆధునికత సంతరించుకున్న నేటి సమాజంలో అమ్మాయి పుడితే పెదవి విరవడం, అబ్బాయి పుడితే అబ్బుర పడటం దారుణమైన విషయం. బాలికల చదువును నిర్లక్ష్యం చేస్తే బాలురను మాత్రమే చదివించాలను వివక్షను అందరూ వదిలిపెట్టాలి. అన్ని రంగాల్లో ముందున్న ఆడవారిని మనం ఆదరించి గౌరవించాలి. సమాజంలో వారికి కూడా పురుషులతో సమానంగా ప్రాధాన్యత ఇవ్వాలి. చట్టసభల్లో మహిళలకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలి.

తేది : 10.03.2015 ఇట్లు,

స్థలం : నల్లగొండ ఆదర్శ మహిళా సంఘం

జిల్లా శాఖ – నల్లగొండ

ప్రచురణ కర్తలు : అధ్యక్ష, కార్యదర్శులు, ఆదర్శమహిళా సంఘం. ప్రతులు : 1000.

## లేఖ

7. నైతిక విలువలను తెల్పుతూ మిత్రునికి రాసే లేఖ.

హైద్రాబాద్

10.03.2015

ప్రియమైన మిత్రుడు శ్రీకాంత్‌కు, నేను క్షేమము.

నీవు కూడా క్షేమమే అని భావిస్తాను.

నేను ఈ మధ్య గాంధీ గారి 'ఆత్మకథ' యైన సత్యశోధన అనే పుస్తకంలో చదివాను. అందులో గాంధీజీ సత్యం, నిజాయితీ, అహింస మొదలైన నైతిక విలువల గురించి తెల్సుకున్నాను. వాటిని ఆచరించి గాంధీజీ గొప్ప స్థాయికి ఎదిగాడు. మహాత్ముడైనాడు.

మనం కూడా నిజజీవితంలో నైతిక విలువలను పాటించడం ఎంతో మంచిది. తోటి మానవులను సోదరభావంతో చూడాలి. అసత్యం పలుకరాదు. ఏ పని చేసినా నిజాయితీగా వుండాలి. స్త్రీ పురుష, పేద – ధనిక వ్యత్యాసాలను పాటించకూడదు.

ఇవన్నీ నీకు వున్నాయని భావిస్తున్నాను. నీవు కూడా నీకు తెల్సిన నైతిక విలువల గురించి లేఖ రాయుము.

ఇట్లు,

నీ ప్రియమిత్రుడు

×××××××

చిరునామా

శ్రీకాంత్

తండ్రి : రాజయ్య

గ్రామం : గడ్కోలు

మండలం : సిరికొండ

జిల్లా : నిజామాబాద్

## III. వ్యాకరణాంశాలు

### అ. విభాగము

8. పుష్ప + అంజలి – సవర్ణదీర్ఘ సంధి

9. అవ్విధంబున – త్రికసంధి

సూ॥ 1. ఆ, ఈ. ఏలు త్రికములు

2. త్రికము మీది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగా నగును.

3. ఆచ్ఛికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు.

10. 'ఇతిహాసామృతము' – రూపక సమాసము

11. ధర్మము కానిది – నఞ్ తత్పురుష సమాసం

12.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| బీదల | కన్నవ | స్త్రములు | పేర్మినొ | సంగుము | తుచ్ఛసౌ | ఖ్యసం |
| భ | ర | న | భ | భ | ర | వ |

ఇది ఉత్పలమాలా వృత్తము.

**ఆ. విభాగము**

13. వర్షాలు పడ్డాయి కాని పంటలు పండలేదు.

14. వాల్మీకి రామాయణం రాశాడు / రచించాడు.

15. తాను పరీక్ష రాయగలలని అన్నాడు రాము.

16. ఒక హల్లు పదేపదే రావడాన్ని వృత్త్యనుప్రాసం అంటారు.

17. రూపకాలంకారం.

**సమాప్తం.**

# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - II 2014 -15

## First Language - Telugu - Paper I

**X Class]** **(Max.Marks:40)** **[Time:2:45 Hrs.**

**సూచనలు :**

1. మొదటి 15.ని॥ల సమయం ప్రశ్నా పత్రం చదవండి అర్థం చేసుకోండి.
2. మిగతా 2.30 ని॥ల సమయంలో జవాబులు రాయండి.
3. జవాబులన్నీ సమాధాన పత్రంలోనే రాయాలి. ప్రశ్నాపత్రంలో రాయకూడదు.

**I. స్వీయరచన** (30 మా॥)

**(అ) కింది ప్రశ్నలకు ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** 4×3 = 12

1. నింబగిరి నరసింహ శతక కర్తను గురించి రాయండి.
2. శివాజీ సోన్ దేవునితో పలికిన మాటల ద్వారా మీరేమి గ్రహించారు ?
3. మిత్రునికి లేఖ రాయడంలో పల్లె వానికి ఎందుకు ఆలస్యం అయ్యింది ?
4. “శాల్యూట్లన్నీ హీరోలకే, హీరోయిన్‌లు ఆ తర్వాతే” అన్న మాట ఎవరన్నారు? ఎందుకనవలసి వచ్చింది?

**ఆ) క్రింది వానిలో ప్రతిభాగం నుండి ఒక ప్రశ్నకు తప్పనిసరిగా పది వాక్యాలలో సమాధానాలను వ్రాయండి.** 3×6=18

5. నగరగీతం ఆధారంగా నగరజీవితం ఎలా ఉంటుందో విశ్లేషించండి ?

(లేదా)

వివాహాలు జరిపే విధానంలో వచ్చిన మార్పులను నాటికి నేటికి వివాహ విధానంలో వచ్చిన మార్పులను తెలుపండి

6. “రూపం కన్న గుణం మిన్న” అనే విషయం బూర్గుల వారికి ఎలా సరిపోతుంది ?

(లేదా)

ఏ రంగంలో నైన చరిత్ర సృష్టించిన మహిళల గురించి రాయండి ?

7. అధికార పీఠం ఎక్కాల్సిన రాముడు అరణ్యాలకు పోవడానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి?

(లేదా)

శూర్పణఖ ఎవరు ? ఆమె అవమానం పొందడానికి కారణమేమిటో వివరించండి ?

**II. పదజాలం** (10 మార్కులు)

**అ) కింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి.** $16 \times {}^{1}/_{2} = 8$

8. పండుగ రోజుల్లో అందరింట్లో అపూపాలు చేసుకుంటారు.
అపూపాలు పదానికి అర్థం ( )
ఎ) పిండి వంటలు బి) రొట్టెలు
సి) వంటకాలు డి) బెత్సకాలు

9. కొందరు ఇతర దేశాలకు వెళ్ళి అర్థం సంపాదిస్తారు. అర్థం అనే పదానికి అర్థం ( )
ఎ) మూలం బి) ధనం
సి) వనం డి) జనం

10. దేవుని మెడలో భక్తులు సుమాలదండ వేస్తారు.
సుమాలదండ అనే పదానికి అర్థం ( )
ఎ) కురుముల దండ బి) కుడుముల దండ
సి) ప్రమిదల దండ డి) పూల దండ

11. నేను పదవ తరగతి పాస్ కావడం నిక్కం. నిక్కం అనే పదానికి అర్థం ( )
ఎ) నిజం బి) అబద్ధం
సి) నిబద్ధం డి) విరుద్ధం

12. స్మరణ దీనికి పర్యాయ పదాలు ( )
ఎ) తలపు–జ్ఞప్తి బి) వలపు–గుర్తు
సి) జాగరణ–వీణ డి) ఎ మరియు బి

13. వృక్షానికి పర్యాయ పదం ( )
ఎ) పక్షం – వక్షం బి) క్షామం–తరువు
సి) భూరుహం–చెట్టు డి) చెట్టు–పుట్ట

14. పెండ్లి అనే పదానికి సర్యాయపదాలు ( )
ఎ) పరిణయం–పరిచయం బి) వివాహం–వివాదం
సి) వివాహం–పరిణయం డి) పిండి–పెళ్ళి

15. గుడి అనే పదానికి పర్యాయపదాలు ( )
ఎ) దేవాలయం–శబ్దాలయం బి) ఆలయం–మలయం
సి) దేవాలయం–కోవెల డి) వల–గెల

16. ఈశ్వరుడు అనే పదానికి వ్యుత్పత్త్యర్థం ( )
ఎ) ధైర్యం కలవాడు బి) శౌర్యం కలవాడు
సి) ఐశ్వర్యం ఉన్నవాడు డి) క్రౌర్యం గలవాడు

17. శ్రియఃపతి అనే పదానికి వ్యుత్పత్త్యర్థం ( )
ఎ) లక్ష్మీదేవి భర్త బి) పార్వతీదేవి భర్త
సి) సరస్వతిదేవి భర్త డి) దేవకీదేవి భర్త

18. అర్థి పదానికి నానార్థాలు ( )

ఎ) వేడేవాడు–ధనవంతుడు
బి) వేడేవాడు–పాడేవాడు
సి) సేవకుడు–సైనికులు
డి) ధనవంతుడు–గుణవంతుడు

19. కుండలి పదానికి నానార్థాలు ( )

ఎ) పాము–నెమలి
బి) పాము–వాము
సి) నెమలి–కమలి
డి) వరుణుడు–కుజుడు

20. ధర్మరాజు ధర్మం తెలిసినవాడు. ధర్మం పదానికి వికృతి ( )

ఎ) దమ్మం
బి) అధర్మం
సి) సధర్మం
డి) మర్మం

21. జనులంతా భగవంతునిపై బత్తి కలిగి ఉంటారు. బత్తి పదానికి ప్రకృతి ( )

ఎ) నత్తి
బి) వత్తి
సి) భక్తి
డి) సుత్తి

22. దానం చేస్తే ఎంతో పున్నెం వస్తుంది. పున్నెం పదానికి ప్రకృతి ( )

ఎ) నాజం
బి) రణం
సి) కన్నం
డి) పుణ్యం

23. దొంగతనం దోషగుణం. దోషం పదానికి వికృతి ( )

ఎ) పాషం
బి) దోసం
సి) నాసం
డి) కోషం

**(ఆ) కింది పదాలను ఉపయోగించి, సొంత వాక్యాలు రాయండి.** 2×1=2

24. నగారా

వాక్యం : మార్చి నెల రావడంతో అన్ని పరీక్షలకు నగారా మ్రోగింది.

25. నిరాడంబరం

వాక్యం : గొప్పవారు నిరాడంబరంగా జీవిస్తూ, అందరికి ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలుస్తారు.

032

# DISTRICT COMMON EXAMINATION BOARD

## సంగ్రహణాత్మక మూల్యాంకనం - 2 - 2014-2015

### ప్రథమ భాష - తెలుగు - పేపరు-2

**తరగతి 10వ** **(మార్కులు : 40)** **[సమయం:2:45 ని॥**

**సూచనలు :**

1. మొదటి 15 నిమిషములు ప్రశ్న పత్రం చదవండి. అర్థం చేసుకోండి.
2. మిగతా 2.30 ని॥ల సమయంలో సమాధానములు వ్రాయండి.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధానపత్రంలోనే వ్రాయాలి.

**I. అవగాహన - ప్రతిస్పందన : (పఠనావగాహన) (20 మార్కులు)**

**1. ఈ కింది గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

లక్ష్మణుడు వెళ్ళడాన్ని గమనించాడు రావణుడు. అదే అదనుగా సన్యాసి వేషంలో సీత సమక్షానికి వచ్చాడు. యతి రూపంలో వచ్చిన రావణున్ని ఆసనం మీద కూర్చుండబెట్టి సముచితంగా అతిథి మర్యాదలు చేసింది సీత. మధ్య మధ్యలో రామలక్ష్మణుల కోసం వాకిలి వైపు చూస్తున్న సీతకు నిరాశే మిగులుతున్నది. రావణుడు సీతను గురించిన వివరాలు అడిగాడు, తెలిపింది. సన్యాసి వివరాలను కోరింది. తాను రాక్షసరాజు లంకేశ్వరుడనని ప్రకటించాడు. తనను పతిగా స్వీకరించమని అడిగాడు. అలాచేస్తే అంతులేని భోగభాగ్యాలతో విలసిల్లుతావని ఆశచూపాడు. ఆ మాటలకు సీత మండిపడింది. రావణున్ని తృణీకరించి మాట్లాడింది. శ్రీరాముడి పరాక్రమాన్ని ప్రస్తావించింది. "నన్ను అపహరించి నీచావును నీవే కొని తెచ్చుకోకు" అని హెచ్చరించింది.

**పై పేరా ఆధారంగా క్రింది వాక్యాలలో ఏవి సరైనవో (✓) , ఏవి సరైనవి కావో (✗) ఈ గుర్తు ద్వారా గుర్తించండి.**

5 × 1 = 5

అ) రాముడు సన్యాసి వేషంలో సీత వద్దకు వచ్చాడు. ( )

ఆ) సీత రావణున్ని చావును కొని తెచ్చుకొమ్మన్నది. ( )

ఇ) తనను పతిగా స్వీకరించమని రావణుడు సీతను అడిగాడు. ( )

ఈ) సీత యతి వివరాలను అడిగి తెలుసుకున్నది. ( )

ఉ) రావణుడు లంకకు రాజు. ( )

2. ఈ క్రింది గద్యభాగాన్ని చదివి, ప్రశ్నలకు సరైన సమాధానాలు వ్రాయండి.

ఆటంకాలు కలుగుతాయని, శ్రమపడవలసి వస్తుందనీ భయపడి అధములైనవారు అసలు ఏ పనినీ మొదలు పెట్టరు. పనిని మొదలు పెట్టిన తర్వాత ఏ చిన్న అడ్డంకి వచ్చినా, పనిని మానుకునేవారు మధ్యములు. ఉత్తములైనవారు ధీరులు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, గొప్ప ధైర్యంతో, ఉత్సాహాన్ని వీడకుండా మొదలుపెట్టిన పనులను పూర్తిచేస్తారే కాని మధ్యలో ఆపివెయ్యరు. దీనినే నిష్ఠ అనవచ్చు. నిష్ఠ కలిగిన వాని మానసిక ఆరోగ్యం శిఖరాగ్ర స్థాయిలో ఉంటుంది.

**ప్రశ్నలు** 5 × 1 = 5

అ) 'ఆటంకాలు' అనగా ? ( )

ఎ) ఆటలు బి) ఇబ్బందులు సి) ఇవేవీకావు

ఆ) చిన్న అడ్డంకి వస్తే మధ్యలో మానుకునేవాడు ........... ( )

ఎ) అధముడు బి) ఉత్తముడు సి) మధ్యముడు

ఇ) ఎవరి మానసిక ఆరోగ్యం శిఖరాగ్ర స్థాయిన ఉంటుంది. ( )

ఎ) నిష్ఠకలిగినవారు బి) పురుషులు సి) స్త్రీలు

ఈ) ఉత్తములెటువంటి వారు ? ( )

ఎ) ధీరులు బి) భీరులు సి) వీరులు

ఉ) ఆటంకాలు కలుగుతాయనుకునే వాడు ఎవడు ? ( )

ఎ) ఉత్తముడు బి) అధముడు సి) ఎవరూకాదు

3. ఈ క్రింది పద్యాన్ని పూరించి, భావం వ్రాయండి.

ఇల్లాలింటికి దీపమౌననగ ............... శ్రీలొంకరామేశ్వరా !

4. ఈ క్రింది పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

కులములోన నొకడు గుణవంతుడుండిన
కులము వెలయు వాని గుణము చేత
వెలయు వనములోన మలయజంబున్నట్లు
విశ్వదాభిరామ ! వినుర వేమ !

**ప్రశ్నలు** 5 × 1 = 5

అ) కులములో ఎలాంటి వారుంటే కులమునకు కీర్తి వస్తుంది ?

ఆ) 'మలయజము' అనగా నేమి ?

ఇ) ఈ పద్యంలో గుణవంతుడు దేనితో పోల్చబడ్డాడు ?

ఈ) ఈ పద్యానికి శీర్షిక వ్రాయండి.

ఉ) వనమనగా ఏమిటి?

## II. సృజనాత్మకత, వ్యక్తీకరణ (10 మార్కులు)

**ఈ క్రింది వానిలో ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2 × 5 = 10**

5. నగర జీవితాన్ని విశ్లేషిస్తూ వ్యాసం వ్రాయండి.
6. 'సమాజంలో స్త్రీలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి' అనే విషయాన్ని తెలిపే 'కరపత్రం' తయారుచేయండి.
7. నైతిక విలువల ప్రాధాన్యతను తెల్పుతూ మీ మిత్రునికి లేఖ వ్రాయండి.

## III. వ్యాకరణాంశాలు : (10 మార్కులు)

**అ) ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 1 = 5**

8. 'పుష్పాంజలి' పదాన్ని విడదీసి, సంధిపేరు వ్రాయండి.
9. 'ఆ+విధంబున' పదాలను కలిపి, సంధికార్యం వ్రాయండి.
10. 'ఇతిహాసమనెడి అమృతము' సమాసపదం వ్రాసి, సమాసం పరు వ్రాయండి.
11. 'అధర్మము' పదానికి విగ్రహవాక్యం వ్రాసి సమాసం పేరు వ్రాయండి.
12. ఈ క్రింది పద్యపాదానికి గురులఘువులను గుర్తించి అది ఏ పద్యపాదమో తెల్పండి ?

    బీదల కన్నవ స్త్రములు పేర్మినొ సంగుము తుచ్ఛసౌ ఖ్యసం

**ఆ. విభాగము**

13. వర్షాలు పడ్డాయి. పంటలు పండలేదు. (సంయుక్త వాక్యం వ్రాయండి.)
14. వాల్మీకిచే రామాయణం రాయబడింది. (కర్తరి వాక్యం వ్రాయండి.)
15. "నేను పరీక్ష రాయగలను" అన్నాడు రాము. (పరోక్ష కథనం వ్రాయండి.)
16. 'వృత్త్యనుప్రాస' అలంకార లక్షణాలు వ్రాయండి.
17. 'అజ్ఞానాంధకారంను తొలగించే విజ్ఞాన దీపాన్ని వెలిగించాలి." పై వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి వ్రాయండి.